# శాంటా క్లారా కౌంటీలో మీ ఓటింగ్ హక్కులను గురించి తెలుసుకోండి

కాలిఫోర్నియా 2020 సాధారణ ఎన్నికలు

ASIAN AMERICANS ADVANCING JUSTICE
ASIAN LAW CAUCUS

నమోదు చేసుకున్న ఓటర్ల అందరికి బ్యాలెట్లు మెయిల్ చేయబడ్డాయి: **అక్టోబర్ 5, 2020 నుండి ప్రారంభం**

బ్యాలెట్ డ్రాప్ బాక్సులను తెరవడం : **సోమవారం, అక్టోబర్ 5, 2020**

రిజిస్ట్రేషన్ గడువు: **సోమవారం, అక్టోబర్ 19, 2020**

వ్యక్తిగతంగా ఓటు సెంటర్లు: **శనివారం, అక్టోబర్ 31, 2020 – మంగళవారం, నవంబర్ 3, 2020**

శాంటా క్లారా కౌంటీ ఎన్నికల కార్యాలయం: 866-430-VOTE (8683)

## ఓటు వేయడానికి సిద్ధం కావడం

ఒక ఎన్నికలలో ఓటు వేయడానికి, మొదట రిజిస్టర్ చేసుకోవాలి! మీరు రిజిస్టర్ చేసుకోవచ్చు ఒకవేళ మీరు:

- యు.ఎస్. పౌరులు అయితే;
- కాలిఫోర్నియా నివాసి అయితే;
- ఎన్నికల రోజ నాటికి మీరు 18 లేదా అంతకంటే ఎక్కువ వయసు కలిగి ఉంటె;
- ప్రస్తుతము జైలులో లేకుంటే లేదా అపరాధం రుజువు చేయబడి పెరోల్ పై లేకుంటే: మరియు
- “మానసిక అసమర్థులు” అని కోర్టు కనుగొనకపోతే.

<u>ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారా?</u>

మీ ఓటర్ రిజిస్ట్రేషన్ సమాచారమును తనిఖీ చేసి నవీకరించండి. voterstatus.sos.ca.gov ని ఉపయోగించండి:

- ✓ మీ మెయిలింగ్ చిరునామాను ధృవీకరించండి
- ✓ మీ కౌంటీ ఎన్నికల కార్యాలయం నుండి సకాలంలో సమాచారం పొందడానికి మీ ఇమెయిల్ చిరునామాను జోడించండి లేదా నవీకరించండి
- ✓ మీ ప్రాంతంలో అనువదించబడిన మెటీరియల్స్ అందుబాటులో ఉంటే, వాటిని అందుకునేందుకు మీ ప్రాధాన్య భాషను సూచించండి

కౌంటీ ఎన్నికల కార్యాలయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండే శాంటా క్లారా ఓటర్ల యాక్సెస్ రిక్వెస్ట్ ఫార్మ్‌ను, ఉపయోగించి కూడా మీ సమాచారాన్ని నవీకరించవచ్చు.

<u>రిజిస్టర్ చేసుకోవాలనుకుంటున్నారా?</u>

**సోమవారం, అక్టోబర్ 19** నుండి మీరు ఇక్కడ రిజిస్టర్ చేసుకోవచ్చు:

- ఆన్‌లైన్‌లో registertovote.ca.gov పై;
- డిఎంవి, పోస్ట్ ఆఫీసు, లైబ్రరీ, లేదా మీ కౌంటీ ఎన్నిక కార్యాలయం వద్ద; లేదా
- అక్టోబర్ 19 నాటికి మెయిల్‌లో ఉండేలా ఓటర్ రిజిస్ట్రేషన్ ఫార్మ్‌ను అభ్యర్థించడానికి కౌంటీ ఎన్నికల ఆఫీస్ నంబరుకు 1-866-430-VOTE (8683) ఫోన్ చేయడం ద్వారా. స్టాంప్ అవసరం లేదు!

<u>ఓటర్ రిజిస్ట్రేషన్ గడువును నేను ఒకవేళ మిస్ అయితే?</u>

పర్వాలేదు! ఎన్నికల రోజుతో సహా, ఆ రోజు వరకు ఏ రోజైనా సరే రిజిస్టర్ చేసుకొని ఓటు వేయవచ్చు.

ఎంపిక 1: రిజిస్టర్ చేసుకొని అక్కడే ఓట్ వేయడానికి, “సేమ్-డే ఓటర్ రిజిస్ట్రేషన్” ఉపయోగించుకునేందుకు మీ కౌంటీలో కౌంటీ ఎన్నిక కార్యాలయము లేదా ఏదైనా ఓటు కేంద్రానికి వెళ్లవచ్చు. అప్పటికప్పుడే పూర్తి చేయడానికి ఓటర్ రిజిస్ట్రేషన్ ఫార్మ్ మరియు బ్యాలెట్ ఇవ్వబడతాయి.

ఎంపిక 2: ఓటు వేయడానికి మీరు రిజిస్టర్ చేసుకోకపోతే మరియు ఎన్నికల కార్యాలయం లేదా ఓటు కేంద్రానికి వెళ్లలేకపోతే, “రిమోట్ యాక్సెసిబుల్ ఓటు-బై-మెయిల్” ఉపయోగించి రిమోట్ గా రిజిస్టర్ చేసుకొని ఓటు ఎలా వేయాలో అడగటానికి కౌంటీ ఎన్నికల కార్యాలయాన్ని సంప్రదించండి.

ASIAN AMERICANS ADVANCING JUSTICE
ASIAN LAW CAUCUS

## ఓటు ఎలా వేయాలి? మీకు ఉన్న ఎంపికలు!

### ఇంటి నుండి ఓటు వేయడం:

అక్టోబర్ 1 నాటికి మీరు రిజిస్టర్ చేసుకొని ఉంటే, నింపడానికి మరియు తిరిగి పంపించడానికి సూచనలతో పాటు స్వయంచాలకంగా బ్యాలెట్‌ను **మెయిల్‌లో** అందుకుంటారు: మీరు:

1. బ్యాలెట్‌ను మెయిల్‌లో పంపించండి – స్టాంప్ అవసరం లేదు!
   - మీ బ్యాలెట్ ఎన్వెలోప్ పై సంతకం చేయాలని మరియు తేదీ వేయాలని గుర్తుంచుకోండి.
   - ఎన్నికల తేదీ లేదా ఆ రోజు ముందు రోజు మీ బ్యాలెట్ పోస్ట్-మార్క్ చేయబడినదని నిర్ధారించుకోండి.
2. కౌంటీ వ్యాప్తంగా లేదా ఓటు కేంద్రము వద్ద ఉంచబడిన ఏన్నో అధీకృత బ్యాలెట్ "డ్రాప్ బాక్సులు" ఒకదానిలో దానిని వేయండి – మళ్ళీ, స్టాంప్ అవసరం లేదు! 24-గంటలు సురక్షితమైన బ్యాలెట్ డ్రాప్ బాక్సులు ఉంటాయి వీటిని అక్టోబర్ 5 నుంచి ప్రారంభించి నవంబర్ 3 రాత్రి 8 గంటల వరకు తెరుస్తారు. మీ ప్రాంతంలోని ఓటు కేంద్రాలు మరియు డ్రాప్-బాక్సులను కనుగొనడానికి eservices.sccgov.org/rov/ కి వెళ్ళండి.

### వ్యక్తిగతంగా ఓటు వేయడం

వ్యక్తిగతంగా ఓటు వేయడానికి మీరు ప్రాధాన్యతనిస్తే, అలాగే చేయవచ్చు! మీ కౌంటీ ఎన్నికల కార్యాలయము మరియు ఓటు కేంద్రాల వద్ద ముందస్తు ఓటింగ్ మరియు సేమ్-డే రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటాయి.

శాంటా క్లారా కౌంటీ ఎన్నికల కార్యాలయం 1555 బెర్గర్ డ్రైవ్ బిల్డింగ్ 2, శాన్ జోస్, CA 95112 వద్ద ఉంది. ఇది ఓటింగ్ కొరకు ఈ సమయాల్లో తెరవబడి ఉంటాయి:
సోమవారం-శుక్రవారం అక్టోబర్ 5 – నవంబర్ 2: ఉదయం 8:00 నుండి – సాయంత్రం 5:00 వరకు
శనివారం-ఆదివారం అక్టోబర్ 24 - 25 మరియు అక్టోబర్ 31 – నవంబర్1: ఉదయం 8:00 నుండి – సాయంత్రం 5:00 వరకు
నవంబర్ 3: ఉదయం 7:00 నుండి – రాత్రి 8:00 వరకు

లేదా కౌంటీ లోని ఏదైనా ఓటు కేంద్రంలో ఓటు వేయవచ్చు. ఓటు కేంద్రాలు **శనివారం, అక్టోబర్ 31, 2020 నుండి మంగళవారం, నవంబర్ 3, 2020** వరకు తెరవబడి ఉంటాయి. ఓటు కేంద్రము ఉన్న ప్రాంతాలు మరియు సమయాల సమాచారాన్ని మీరు మెయిల్ ద్వారా అందుకుంటారు, లేదా మీ ప్రాంతానికి దగ్గరలోని ఓటు కేంద్రాలను కనుగొనడానికి eservices.sccgov.org/rov/ కి వెళ్ళండి.

ఎన్నికల రోజు, ఓటు కేంద్రాలు **ఉదయం 7 నుండి రాత్రి 8** వరకు తెరవబడి ఉంటాయి. *రాత్రి 8 గంటలలోగా మీరు క్యూలో ఉన్నంత వరకు, మీరు ఓటు వేయగలుగుతారు.*

బ్యాలెట్‌ను అందుకునేందుకు ఏదైనా ఓటు కేంద్రానికి వెళ్ళండి మరియు మీ పేరు, చిరునామా చెప్పండి. ఆంగ్లేతర భాషలో ఓటింగ్ చేయడానికి మీరు ప్రాధాన్యం ఇస్తే, ఆ భాషలో ఏవైనా మెటీరియల్స్ ఉన్నాయేమో మరియు ఓటు కేంద్రము వర్కర్లు ఎవరైనా ఆ భాషలో మాట్లాడతారేమో అడగండి.

<u>ప్రజా ఆరోగ్య సంరక్షణలు ఏవైనా ఉన్నాయా?</u>
ఉన్నాయి. ఓటు కేంద్రంలోని సిబ్బంది మాస్కులను ధరిస్తారు మరియు ప్రజా ఆరోగ్య మార్గదర్శకాలను అనుసరిస్తారు, మరియు సామాజిక దూరానికి వీలు ఉండేలా ఓటు కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ముఖానికి మస్కును ధరించడం మరియు సామాజిక దూరాన్ని పాటించడం వంటి వాటితో సహా, రాష్ట్ర మరియు స్థానిక ప్రజారోగ్య నియమాలకు ఓటర్లు కట్టుబడి ఉండాలి.

<u>ఓటింగ్ చేసేటప్పుడు నేను నా ఐడి ని చూపించాలా?</u>
చాలా వరకు,అన్ని సందర్భాలలో అవసరం లేదు. మీరు మొదటిసారి ఓటు వేస్తుంటే మరియు మీరు ఓటు రిజిస్టర్ చేసుకున్నప్పుడు మీ డ్రైవర్ లైసెన్స్ నంబరు, రాష్ట్ర ఐడి నంబరు, లేదా సామాజిక భద్రత నంబరును చేర్చి ఉండకపోతే మాత్రమే మీరు మీ డాక్యుమెంట్లను చూపించవలసి ఉంటుంది. ఇటువంటప్పుడు చాలా డాక్యుమెంట్లు పనికి వస్తాయి. మీరు ఆందోళన చెందితే, ముందస్తుగా మీ ఎన్నికల కార్యాలయానికి కాల్ చేయండి.

**<u>ఓటు వేయడంలో సహాయపడటానికి నేను ఎవరినైనా తెచ్చుకోవచ్చా?</u>**
తెచ్చుకోవచ్చు. వ్యక్తిగతంగా ఓటు వేయడానికి ఇద్దరు వ్యక్తులను వెంట తెచ్చుకునేందుకు కాలిఫోర్నియా చట్టం అనుమతిస్తుంది, అయితే వారు మీ యజమాని లేదా మీ యూనియన్ కి ప్రాతినిధ్యం వహించకూడదు. కుటుంబ సభ్యుడిని లేదా స్నేహితుడిని తీసుకురండి.

ASIAN AMERICANS ADVANCING JUSTICE
ASIAN LAW CAUCUS

## **ఓటు వేసేటప్పుడు నాకు సమస్యలు వస్తే ఏమి చేయాలి**?

ఓటు వేయడం మానివేయకండి! తిరిగి-రిజిస్టర్ చేసుకునేందుకు మరియు ఓటు వేసేందుకు **సేమ్-డే ఓటర్ రిజిస్ట్రేషన్‌ను ఉపయోగించాలని కోరండి**. ఏదైనా కారణం చేత అలా చేయలేకపోతే, **ప్రొవిజనల్ బ్యాలెట్ కొరకు అడగండి**, మీ అర్హతను ఎన్నికల అధికారులు ధృవీకరిస్తే, ఎన్నికల రోజు తరువాత మీ బ్యాలెట్ లెక్కించబడుతుంది.

లేదా, ఎలక్షన్ డే ఓటర్ ప్రొటెక్షన్ హాట్‌లైన్‌కు కాల్ చేయండి:

- ఆంగ్లంలో సహాయం కొరకు 866-OUR-VOTE (866-687-8683).
- ఆంగ్లము, మాండరిన్, కాంటోనీస్, వియత్నామీస్, కొరియన్, బెంగాలీ, ఉర్దూ, హిందీ మరియు తగలోగ్ భాషలలో సహాయం కొరకు 888-API-VOTE (888-274-8683).
- NALEO ఎడ్యుకేషనల్ ఫండ్ టోల్-ఫ్రీ ద్విభాషా ఆంగ్లము-స్పానిష్ హాట్‌లైన్ 888-Ve-Y-Vota (888-839-8682).

## **ఆంగ్లంలో కాకుండా వేరే ఇతర భాషలలో నేను ఓటు వేయగలనా**?

వేయగలరు! ఖైమర్, చైనీస్, తగలోగ్, హిందీ, జపనీస్, కొరియన్, స్పానిష్ లేదా వియత్నామీస్ భాషలలో ఓటు వేయడానికి మీరు ప్రాధాన్యతనిస్తే, మీరు ఓటు వేయగలిగే అనువదించబడిన బ్యాలెట్లు అందుబాటులో ఉంటాయి. మీరు నేపాలి, గుజరాతి, పంజాబి, తమిళ్, మరియు తెలుగు మాట్లాడితే, అనువదించబడిన "ప్రతిరూప" బాలెట్లు అందుబాటులో ఉండవచ్చు.

ఒకవేళ మీరు ఇంటి నుండి ఓటు వేస్తుంటే మరియు మీకు అనువదించబడిన బ్యాలెట్లు లేదా ఇతర వనరులు కోరుకుంటే, 866-430-VOTE (8683) పై ఎన్నికల కార్యాలయానికి కాల్ చేయండి మరియు మీకు అనువదించబడిన బ్యాలెట్‌ను పంపమని కోరండి

మీరు వ్యక్తిగతంగా ఓటు వేస్తున్నట్లయితే, ఓటు కేంద్రము వర్కర్లను అనువదించబడిన బ్యాలెట్ల కొరకు అడగండి. మీకు సహాయపడటానికి ద్విభాషా పోల్ వర్కర్లు కూడా అందుబాటులో ఉండవచ్చు.

ఓటు వేయడంలో భాషా ప్రాప్తి గురించి మరింత వివరించే హ్యాండ్‌ఔట్‌ను కూడా మీరు advancingjustice-alc.org/know-your-voting-rights/ వద్ద కనుగొనవచ్చు.

ఏషియన్ అమెరికన్ అడ్వాన్సింగ్ జస్టిస్ – ఏషియన్ లావ్ కాకస్
55 కొలంబస్ అవెన్యూ, శాన్ ఫ్రాన్సిస్కో, సిఎ 94111
టెలిఫోన్ (415) 896-1701
www.advancingjustice-alc.org